ప్రత్యక్ష సాక్షి
RNI No.APTEL/2011/38267
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 015 ఆదివారం 19-07-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్, రెడ్ హిల్స్ లో తెలంగాణ ఎస్సీ/ఎస్టీ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎస్ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రైజ్ హర్--26 మహిళా సాధికారత సదస్సు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్య రాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సమావే శంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు ఎల్లప్పుడూ పాజిటివ్ ఎనర్జీతో ముందుకు సాగాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి “పే బ్యాక్ టూ సొసైటీని ప్రతి ఒక్కరిని అలవర్చుకోవాలని సూచించారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ జాతీయ గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను మరింత బలోపేతం చేస్తూ మహిళల్లో పొదుపు, స్వయం ఉపాధి, పారిశ్రామి కాభివృద్ధిని ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

ప్రతి ఒక్కరు జీవితాంతం నిత్య విద్యార్థు లుగా నేర్చుకుంటూ ముందుకు సాగాలని, ముఖ్యంగా ఎస్సీ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను చాటుకుని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.

# పేరిణి నాట్యం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక..

## కాళోజీ కళాక్షేత్రాన్ని కళలకు శాశ్వత వేదికగా తీర్చిదిద్దుతున్నాం : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ రాష్ట్ర తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో,నటరాజ కలకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ వరంగ ల్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో గజ్జెల రంజిత్ కుమార్ నిర్వ హించిన “పేరిణి నాట్య గురు- శిష్య పరంపర” వేడుకకు ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. తొలుత పలువురు నృత్యకళా కారులు చేసిన కళా ప్రదర్శనలు తిలకించారు, అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేరిణి నాట్యం వంటి గొప్ప సాంప్ర దాయ కళలను సంరక్షించడం చిన్న విషయం కాదన్నారు. ఎంత మంది పాల్గొన్నారన్నది కాకుండా, ఈ కళా సంప్రదా యాన్ని భావితరాలకు చేరవే యాలనే తపన ఉ ండటం గొప్ప విషయమని కొనియాడారు.

పేరిణి నాట్యం కేవలం ఒక నృత్యరూపం మాత్రమే కాదని, యుద్ధానికి వెళ్లే వీరుల్లో ధైర్యం, ఉత్సాహం నింపే అపూర్వమైన వారసత్వ కళారూపమని పేర్కొన్నారు. కాళోజీ కళాక్షేత్రం రాష్ట్రంలో కళలకు నిలయంగా మారడం ఎంతో ఆనందంగా ఉందన్నా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నిలిచి పోయిన కళాక్షేత్ర నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి, కొద్ది నెలల్లోనే అందుబాటులోకి తీసుకు రావడం వల్ల నేడు ఇక్కడ వరుసగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నా యని తెలిపారు. ఇలాంటి వేదికల ద్వారా యువతకు మన సంస్కృతి, సంప్రదాయా లు చేరువవుతాయని అన్నా రు. పేరిణి నాట్య గురు- శిష్య పరంపరను కొన సాగిస్తూ ఈ కళను సజీవంగా ఉంచుతున్న గురువులు,కళాకారులు, నిర్వా హకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రపంచా నికి చాటి చెప్పే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నటరాజ కళ కృష్ణ,పద్మశ్రీ అవార్డ్ గ్రహీత ఉమా మహేశ్వరి,ధరావత్ రాజ్ కుమార్,విజయ రచన, పేరిణి నృత్య గురువులు, నాట్య కళాకారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాదు.. పచ్చదనం, పరిశుభ్రత కూడా ముఖ్యం..

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**(మంద గంగాధర ప్రత్యక్ష సాక్షి బ్యూరో అనంతపురం)**

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు పచ్చదనం పరిశుభ్రతను కూడా ప్రాధాన్యతగా తీసుకొని తమ ప్రభుత్వం పని చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందులో భాగంగా ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. రామగిరి మండలం కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఇంకుడు గుంత తవ్వడానికి భూమి పూజ చేశారు. తడి చెత్త - పొడి చెత్తను వేరు చేయు విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత పాఠశాల మొత్తం ఆమె పరిశీలించారు. వంటగది లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. వంటగది నిర్మాణానికి ఎంత మేర ఖర్చవుతుందని ఆరా తీశారు. వెంటనే ఆమె స్పందించి మండల పరిషత్ నుంచి మూడు లక్షల రూపాయలతో వంటగది నిర్మించాలని ఎంపీడీఓని ఆదేశించారు.

**రూ.80లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత..** రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. గ్రామ సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద 45లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన రోడ్డు వద్ద ఎమ్మెల్యే సునీతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ పాదయాత్రతో రోడ్డు మార్గం మీదుగా ఆలయానికి వెళ్లారు. అక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులతో కలిసి భోంచేశారు. అనంతరం పాపిరెడ్డిపల్లి గ్రామంలో 35 లక్షల ఎన్ఆర్ఈజీఎస్, డిఎంఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి సమస్యగా ఉన్న రోడ్లను నిర్మించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# భారతదేశ సాంకేతిక చరిత్రలో సరికొత్త అధ్యాయం..




**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)**

సాంకేతిక పరిజ్ఞానం అభి వృద్ధి చెందిన వలన దేశం అభివృద్ధి వైపు పయనిస్తుం దని మరియు ప్రజలందరికీ కావలసిన వనరులు అందు బాటులో ఉంటాయని పాఠశాల నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. మొదటి ప్రైవేట్ రాకెట్ లాంచ్ విజయవంతం కావడం వలన శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక విజయోత్సవ సమావేశానికి హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ స్పేస్ స్టాప్ స్కై రూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన దేశపు మొట్టమొదటి ప్రవేట్ ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి నింగిలోకి దూసుకెళ్లి చరిత్ర సృష్టించిందని వారు చెప్పారు.

ఈ చారిత్రాత్మక ప్రయోగం విజయవంత మైనదని వారు హర్షం వ్యక్తం చేశారు. నింగిలోకి రాకెట్ ప్రవేశ పెట్టడం విజయ వంతం కావడం వలన విద్యార్థులందరూ జాతీయ జెండాలను ఊపుతూ జయహో భారత్ అని నినాదాలు చేసి స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాసంస్థలకుఇవ్వాల్సినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ పై సంబంధిత సీఎం విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు కాబట్టి మంత్రి వివేక్ వెంకటస్వామి ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు ఇప్పించాలని ఆయన కోరారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కాలేజీ యాజమాన్యాలకు 4500 కోట్లు ఇవ్వవలసి ఉండగా ఒక్కొక్కసారి పెరుగుతూ తగ్గుతూ ఉంటది కాబట్టి ఆ హెచ్చుతగ్గులను చూసుకొని కాలేజీలకు ఫండ్ ఇవ్వాల్సి ఉంటుందని అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తానన్న ఫీజు బకాయిలు చెల్లిస్తున్న 4100 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదు వారి నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నానని పేద విద్యార్థులకు 4100 కోట్లు ఇవ్వలే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినంక ఈ సంవత్సరం 8200 కోట్ల రూపాయలు ప్రభుత్వాలు కాలేజీ యాజమాన్యాలకు చెల్లించాల్సిన పద్ధతి ఉండేది దాంతోటి విద్యార్థులు చక్కగా చదువుకునేదని ఇప్పుడు ఇంకా ఇవ్వట్లేదని తల్లిదండ్రులు విద్యార్థులు కూడా యాజమాన్యాలు విద్యార్థి సంఘాలు కూడా ప్రభుత్వముకు పోయి నిరసన తెలియజేస్తే మొక్కుబడిగా 850 కోట్లు చెల్లిస్తే 250 కోట్లు రూపాయలు మంజూరు చేసిండు.

మొన్న లాస్ట్ చివరి మంత్ 650 కోట్లు అవి పోయిన నెల చివరిగా 250 కోట్ల చెల్లించాలని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాం మరి ఇవాళ బడుగు బలహీన వర్గాలకుసంబంధించినటువంటి విద్యార్థులు చదువుకొని రేపు ఉన్నతమైన ఉద్యోగాలు చేసుకొని తల్లిదండ్రులను పోషించి స్థానికంగా మంచిగ బతుకుదామనుకునే క్రమంలో మరి వారిఆశలను అడియాసలు చేసి ప్రభుత్వాలు పిల్లల్ని వారిని మానసికంగా చంపిస్తున్నారని మేము ఇక్కడ ఉన్న స్థానిక ఎంపీ ని తెలుగుదేశం పార్టీ నుండి కోరుతున్నాం సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా ఉ న్నాడు. మీరు చెప్పండి మన కాంగ్రెస్ నాయకులు స్థానికంగా ఉన్నారు పిల్లలను కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారు తప్పనిసరిగా పేద విద్యార్థులు యాజమాన్యాలు ఒత్తిడి గురై మేము కాలేజీలకు వెళ్ళాం ఎన్నోసార్లు చాలా బాధపడుతున్న సందర్భాలు మా దగ్గరికి వచ్చాయి. మరి మంత్రి వివేక్ దృష్టి పెట్టి వెంటనే సీఎంకు దృష్టికి తీసుకుపోయి ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ యాజమాన్యాల తోటి మాట్లాడి విద్యార్థి పి విద్యార్థులకు అందించవలసిన అవసరం మంత్రి గారికి ఎంతైనా ఉ ందని తెలుగుదేశం పార్టీ తరపున నుండి నేను కోరుతున్నాం. ఈ సమస్యను స్థానిక ఎమ్మార్వో తోటి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లాలని మేము నిర్ణయించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

# ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను దర్శించుకున్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయ వాడలోని కనకదుర్గ అమ్మ వారిని శనివారం రోజున ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న మాజీ చీఫ్ విప్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ అధికా రులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు అంతరాలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. దర్శనానం తరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి మంత్ర పుష్పాలతో వేదాశీర్వ చనం (ఆశీర్వాదాలు) పలికారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం,పవిత్ర తీర్థప్రసాదా లు, అమ్మవారి చిత్రపటాన్ని వారికి బహూకరించి గౌరవిం చారు. అమ్మవారి దర్శనం అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. “దుర్గమ్మ తల్లి కృపాకటాక్షా లతో రెండు తెలుగు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యా లతో, సుఖ శాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించాను. అమ్మవారి దర్శనం అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరిగింది. ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లు, ప్రోటోకాల్ మర్యాదలు చాలా బాగు న్నాయి” అని పేర్కొన్నారు.

# మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో లో వోల్టేజి సమస్యకు పరిష్కారం..



**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాములపల్లి అనుబంధ గ్రామమైన రాంనగర్ లో గత కొన్ని రోజులుగా లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదారి తిరుపతి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా అధికారులు స్పందించి ఈరోజు నూతన్ ట్రాన్స్ఫర్మర్ అమర్చగా రాంనగర్ ప్రజల కోరిక మేరకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి సమస్యకు పరిష్కారం చూపించిన మంత్రిగారికి మరియు విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కదారి తిరుపతి,వెంగళాయిపేట సర్పంచ్ మోకెనపల్లి గోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెట్ల కిషన్,లైన్ మెన్ సంజీవ్ రాములపల్లి గ్రామ వార్డు సభ్యులు మహేశుని లీలావతి శంకర్,గురిజాల మల్లేశం,దీకొండ మహేందర్, సుంకే శ్రీలత అనిల్,ఓరుపుల కుమార్ యముండ్ల కనకేష్,కదారి మల్లయ్య,బీర్ల ఐలయ్య,అత్తెన తిరుపతిలు పాల్గొన్నారు.

# కొండాపూర్ గ్రామా చెరువులో బర్రెల కాపరి చెరువులో పడి మృతి..

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టు జగిత్యాల**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలుక లస్మయ్య తండ్రి: కిష్టయ్య, 68 సంలు, యాదవ కులం అనునతడు గ్రామంలోని బర్రెలు మేపుకుంటూ జీవిస్తాడు . శుక్రవారం రోజున ఉదయం 10.గంటలకు గ్రామంలోని బర్రెలను మేపుకుంటూ చెరువు వద్దకు వెళ్ళినాడని, రాత్రి అయిన తిరిగి ఇంటికి రాలేదని, దాంతో తన భర్త గురించి వెతకగా ఈ రోజు శనివారం రోజున ఉదయం 6.గంటలకు, చెరువులో తన శవం లభ్యమైనదని చెప్పి, తన భర్త లస్మయ్య ఇంటి నుంచి బర్రెలను మేపడానికి వెళ్లి, అట్టి బర్రెలు గ్రామా శివారులో గల చెరువులోకి పోగా, వాటిని తోలడానికి లస్మయ్య చెరువులోకి దిగగా, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించినాడని, అతని భార్య ఎలుక దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాది మేరకు వెల్కటూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై పి. ఉదయ్ కుమార్. తెలిపారు



# దోపిడీ లేని సమాజం కోసం ఉద్యమించండి..

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు... ఎండి అబ్బాస్






**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

నేటి సమాజంలో అంతరాలు పెరిగిపోయి పేదరికం,దోపిడీ, వివక్షత తీవ్రమవుతుందని, సమ సమాజ స్థాపన కోసం వర్గాలు లేని సమాజం కోసం నిరంతరం వర్గ పోరాటాలు చేయాలని, సమాజం అభివృద్ధి కావాలంటే అది వర్గ పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు..శనివారం హనుమకొండ దీన్ దయాల్ నగర్ లోని, ఉపాధ్యా య భవన్లో సిపిఎం హనుమ కొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్లాసులకు ప్రిన్సిపాల్ గా బొట్ల చక్రపాణి వ్యవహరించారు.ఈ సందర్భం గా ఎం.డి. అబ్బాస్ మాట్లాడు తూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం,మతం ప్రాంతం ఆధారంగా ప్రజల ఈ మధ్య విభజన తీసుకువస్తూ పరిపాలన చేస్తుందన్నారు, నూతన ఆర్థిక విధానాలపి మూలంగా దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని అన్నారు, ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా పడిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల రద్దు రైతు చట్టాల రద్దు చేసి యాజమా న్యాలకు బహుళ జాతి కంపెనీలకు లాభాలు తెచ్చే విధంగా లేబర్ కోడులు, వ్యవసాయ చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని,, వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య, రాగుల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు టి. ఉప్పలయ్య,వి వీరన్న, మంద సంపత్,దొగ్గల తిరుపతి, కాడబోయిన లింగయ్య, వేలు రజిత, ఎల్ దీప నాయకులు గుమ్మడిరాజుల. రాములు, ఓరుగంటి. సాంబయ్య, కారు ఉపేందర్, మంద మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల శ్రేయస్సుకై ప్రతిరోజూ గంట నో ఫోన్ నో టీవీ తీర్మానం



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, కుటుంబ అనుబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ఫిల్టర్ బెడ్, మందమర్రి లో నిర్వహించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం పి టి ఎం లో ఒక వినూత్న తీర్మానం ఆమోదించబడింది. ఈ తీర్మానం ప్రకారం ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి 7:00 గంటల వరకు నో ఫోన్ -- నో టీవీ సమయంగా పాటించాలని తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ఒక గంట సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా, టెలివిజన్ చూడకుండా పూర్తిగా పిల్లలతో గడుపుతూ వారి ఇంటి పనులు, చదువులు, అభ్యాసంలో తోడ్పాటు అందించాలని వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలు బలపడతాయని, ఏకాగ్రత, క్రమశిక్షణ,బాధ్యతాయుతమైన అలవాట్లు పెంపొందుతాయని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, డా. భీంపుత్ర శ్రీనివాస్, ఉమాదేవి, రవి, లలిత, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రంగసాయిపేట భీరన్న బోనాల పండుగకు ప్రముఖులకు ఆహ్వానం





**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలో గల రంగసాయిపేట ప్రాంతంలోని కురుమ కులస్తులకు ఇలవేల్పు అయిన శ్రీ బీరన్న బోనాల పండుగ ఈనెల 25 శనివారం రోజున జరిగే బోనాల పండుగకు రావాలి అని మాజీ కార్పొరేటర్ కొంతం తారా మోహన్ కేడల పద్మ జనార్ధన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోలుగుడ్డు సారయ్య, దామరకొండ కర్ణాకర్, గౌడ సంఘ నాయకులు పాలకుర్తి శీను సుమన్ విలాసాగరం భాస్కర్ జనతా పరపతి సంఘం అధ్యక్షుడు కెడల మల్లేశం, శాలివాహన కుమ్మరి సంగం ఉపాధ్యక్షుడు అవునూరి కుమారస్వామి గారిని రంగశాయిపేటలో జరిగే బీరన్న బోనాల పండుగకు శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి కురుమ కుల సంగం కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రాన్ని అందించి ఆహ్వానించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో కురుమ కుల సంఘం అధ్యక్షులు మండలహరీష్ ప్రధాన కార్యదర్శి జినుక రమేష్ గౌరవ అధ్యక్షులు మండల సీతారాములు, మండల రాములు మండల ప్రభాకర్, మండల నరసింహా రాములు మండల యాదగిరి దూడే పరమేష్ తదితరులు పాల్గొని ఆహ్వానించడం జరిగింది.

# ఎస్ ఐ ఆర్ శిబిరాన్ని సందర్శించిన శ్రావణి రాకేష్..

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

ఎస్ ఐ ఆర్ శిబిరాన్ని శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అమ్మిరి శెట్టి శ్రావణి రాకేష్ సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించి బి ఎల్ ఓ.ల ద్వారా మీకు ఫామ్స్ అందనట్లయితే మరియు ఫామ్స్ అంది అట్టి ఫామ్స్ ను బి ఎల్ ఓ లకు అందించని వారు ప్రభుత్వం విధించిన గడువు త్వరలోనే ముగుస్తున్నందున ఈనెల 19న ఆదివారం 12వ వార్డు పరిధి లోని రాజమాత గుడి సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రత్యేక శిబిరంలో 199 మరియు 200 లకు సంబంధించిన బూతు లెవల్ అధికారులు మీకు అందుబాటులో ఉంటారని, అట్టి ఫామ్స్ ను నింపడానికి వాలంటీర్లు



కూడ ఉదయం. 9.30.నుండి 4. గంటల వరకు అందుబాటులో ఉంటారని, మీరు వచ్చేటప్పుడు ఓటరుకు సంబంధించిన ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను తీసుకు రావాలని వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ కోరారు...

# మెట్పల్లి గంగమ్మ దేవాలయం అధ్యక్షులుగా పర్మి నరసయ్య



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని గంగమ్మ దేవాలయం నూతన కమిటీహొహొశనివారం ఏకగ్రీవంగా జరిగింది నూతన అధ్యక్షులుగా పర్మి నరసయ్య ఉపాధ్యక్షులుగా ఆర్మూర్ రాజేష్ ప్రధాన కార్యదర్శిగాపారిపెల్లి కిషన్ సహాయ కార్యదర్శిగా సుంకేటి గణేష్ క్యాషియర్ గా మాన్కాల చిన్నయ్య మరియు సలహాదారులు కుడుముల సాయన్న ఆర్మూర్ గంగారం మాన్కాల పోచయ్య కార్యవర్గ సభ్యులుగా తోపారపు రాజేందర్ దివిటి దీపక్ రమేష్ గోపాల్ పర్రె శంకర్ పారి పెల్లి శంకర్హొహొఆర్మూర్ రంజిత్హొహొమగ్గిడి రాజేందర్ హొబాలకిషన్ మహేంద్ర శంకర్ సాయిలు సురేష్ నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఫర్మి నరసయ్య గారిని మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్హొహొశాలువతో ఘనంగా సన్మానం చేశారు. కార్యవర్గ సభ్యులను అభినందించారు ఎన్నికైన నూతన కమిటీ వారు తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఆర్ కె పాఠశాలలో ఘనంగా గోరింటాకు ఫెస్టివల్ డే వేడుకలు





**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

పట్టణంలోని ఎస్ఆర్ కె పాఠశాలలో శనివారం గోరింటాకు ఫెస్టివల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్ఆర్ కె పాఠశాల కరస్పాండెంట్ పెద్దపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ గోరింటాకులో అనేక ఔషధ ప్రయోజనాలు ఉన్నాయని ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు కాళ్ళు చేతులకు పెట్టుకోవడం వలన వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలు,వెళ్ళమధ్య ఇన్ఫెక్షన్లను రాకుండా నిరోధిస్తుందన్నారు. కాళ్లు చేతులు ఎంతో అందంగా కనిపిస్తాయని చర్మ రక్షణ కీళ్ల నొప్పులు, తిమ్మిర్లు నియంత్రించడంలో గోరింటాకు ఆయుర్వేద ఔషధముల పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం శ్రీనివాసరెడ్డిని కలిసిన పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రోజున రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ ,మాజీ మండల అధ్యక్షుడు ఎజాజ్ ఖాన్, దిలీప్ సెట్, అర్జున్ యాదవరావు, లక్ష్మణ్, అజారుద్దీన్, శ్రీకాంత్, విజయ్, రాజేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్‌ని కలిసిన పోతంగల్ మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూణే అర్జున్, సురేష్, యాదవరావు, లక్ష్మణ్,అజారుద్దీన్, శ్రీకాంత్, విజయ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ జిల్లా పల్లి విలేజ్ లో సిసి రోడ్లు పనులు ప్రారంభం..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలోని ఓల్డ్ జిల్లాపల్లి నందు సిసి రోడ్డు నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి అదేవిధంగా గ్రామ పెద్దలు ఆశీస్సులతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని గ్రామ సర్పంచ్ శకుంతల తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుఖేందర్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.



# విక్రమ్ I రాకెట్ విజయవంతంలో కరీంనగర్‌కు చెందిన రోహిత్ భాగస్వామ్యం..

**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)**

ఈ రోజు శ్రీహరికోట నుండి విక్రమ్-1 రాకెట్ 'మిషన్ ఆగమనం' ద్వారా విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లినప్పుడు టూల్ డిజైనింగ్ టీం లీడ్ రోహిత్ తన ఆనందానికి అవధులు లేవని చెప్పారు.. ఎందుకంటే ఆ రాకెట్ పార్ట్స్‌ను తయారు చేసిన టూల్స్‌ను తన చేతులతో డిజైన్ చేశాడు. ఈ చారిత్రాత్మక విజయానికి కారణమైన స్కైరూట్ ఎరోస్పేస్ టీమ్‌లో కరీంనగర్ కు చెందిన కత్తురోజు రోహిత్ కూడా భాగస్వామి కావడం కరీంనగర్ కు చాలా గర్వకారణం.

రోహిత్ CITD (Central Institute of Tool Design)లో మాస్టర్స్ డిగ్రీ చేశారు. తర్వాత బెంగళూరులో 4 ఏళ్ల కోర్ ఇంజనీరింగ్ అనుభవం రోహిత్ ను ఈ స్థాయికి చేర్చాయి. జూలై 2022లో స్కైరూట్ ఏరోస్పేస్‌లో జాయిన్ అయ్యాడు. అప్పటినుండి వారి డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన విక్రమ్-1 (ఎఆనెతీుఎ-1) రాకెట్ తయారీలో భాగస్వామి అయ్యాడు.ఇది ఇతని జీవితం లోనే ఒక ఉన్నత విజయం.

ఒక టూల్ డిజైనర్‌గా నేను మీకు చెప్పేది ఏంటంటే... బయట ప్రపంచానికి కేవలం రాకెట్ లాంచ్ మాత్రమే కనిపిస్తుంది. కానీ ఆ రాకెట్ అంతరిక్షంలోకి సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళ్లాలి అంటే, దాని వెనుక



ఉండే మ్యానుఫ్యాక్చరింగ్ టూల్స్ అత్యంత ఖచ్చితత్వంతో (గ్రాతీవ-ఎఱంఱశీఅ) డిజైన్ చేయబడాలి. రాకెట్ బాడీకి వాడిన కార్బన్ కాంపోజిట్ స్ట్రక్చర్స్ తయారీకి, అలాగే కలాం సిరీస్ సాలిడ్ మోటార్స్ అసెంబ్లీకి అవసరమైన కీలకమైన టూల్స్, మోల్డ్స్, మరియు ఫిక్స్చర్స్ డిజైన్ చేయడంలో నా వంతు సేవల్ని అందించానని చెప్పారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్



ప్రత్యక్ష సాక్షి ,సుల్తానాబాద్

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని సుల్తానాబాద్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులనుపరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన దాదాపు కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్,, ప్రధాన కార్యదర్శి అవునూరిసత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆవుల శివకృష్ణ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు బోయిని భూమయ్య, పెగడ శ్యాం సుందర్, మల్యాల కరుణాకర్, అంబాల నర్సయ్య, మాదూరి పృథ్వీ, వేముల స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)



కె పి హెచ్ బి కాలనీ సీనియర్ నాయకుడు పి.వి.రమణ తండ్రి, పి. వెంకయ్య పరమపదించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బి ఆర్ యస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా , మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు , పగడాల బాబూరావు వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి అంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరాడంబర జీవనం, మంచితనం, మానవత్వం, కుటుంబం పట్ల ఆయన చూపిన ప్రేమ ఎల్లప్పుడూ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని అన్నారు..

# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపిన మాక్ పోలింగ్..

## ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలు

## నిజమైన ఎన్నికల తరహాలో పోలింగ్, కౌంటింగ్‌పై అవగాహన




ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యతను పెంపొందించే లక్ష్యంతో శనివారం సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను నిజమైన ఎన్నికల మాదిరిగా నిర్వహించారు. ఓ వైపు పాఠశాల విద్యార్థి నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రక్రియ చేపట్టగా, మరోవైపు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల తరహాలో పోలింగ్, ఓటింగ్, కౌంటింగ్ విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం విశేషంగా నిలిచింది.పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయడం, అనంతరం ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్వహించే విధానాన్ని అనుసరిస్తూ నిర్వహించారు. హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ పదవులకు మొత్తం 18 మంది విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పరిశీలనలో 3 నామినేషన్లుతిరస్కరించారు.

అనంతరం ఇద్దరు అభ్యర్థులుఉపసంహరించుకోవడంతో, తుది పోటీలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. వారికి ప్రత్యేక ఎన్నికల గుర్తులు కేటాయించి బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరూ ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ, ఓటు విలువపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి మొత్తం ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగా, ఈ వినూత్న కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, విద్యావేత్తలు అభినందించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై ఆచరణాత్మక అవగాహన కల్పించిన ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంఆదర్శప్రాయంగా నిలిచింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీ కై దరఖాస్తుల ఆహ్వానం..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్



సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీ చేయుటకై ఆసక్తిగల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య శనివారం తెలిపారు, సుల్తానాబాద్ మండలానికి చెందిన 7 వ తరగతి ఉత్తీర్ణత కలిగి, 25 నుండి 55 సంవత్సరాల వయసు గల జనరల్ మహిళా అభ్యర్థులు తేదీ: 19.07.2026 నుండి 23.07.2026 సాయంత్రం లోగా టీజీ ఎంఎస్ గ ర్రెపల్లి పాఠశాలలో తమ దరఖాస్తులుసమర్పించాలని తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు టీజీ ఎంఎస్ గర్రెపల్లి పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్ ని ఈ మొబైల్ నెంబర్ లో ( 9397034734 ) సంప్రదించాలని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు జి.పి.ఓ చేయూత

## రాపల్లి గ్రామంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత

## అనాథలైన చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన కళ్లేపల్లి గౌతమి, హరీష్ ఇటీవల మృతి చెందడంతో వారి ముగ్గురు చిన్నారులు తల్లిదండ్రుల ప్రేమకు దూరమై అనాథలుగా మిగిలారు. ప్రస్తుతం వారి ఆలనా పాలన చూసే వారు లేకపోవడంతో చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విషాదాన్ని తెలుసుకున్న రాపల్లి గ్రామ జి.పి.ఓ సంధ్య వారి కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ధైర్యం చెప్పి, కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని తెలిపారు. చిన్నారులు ప్రస్తుతం అమ్మమ్మ సంరక్షణలో ఉన్నప్పటికీ, ఆమె ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా ఉండటంతో వారి పోషణ, విద్య, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కడు పేదరికంలో జీవిస్తున్న ఈ కుటుంబానికి మరింత సహాయం అవసరమని గ్రామస్థులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, గ్రామస్థులు ముందుకు వచ్చి ఆ ముగ్గురు చిన్నారుల విద్య, పోషణ, భవిష్యత్తుకు అండగా నిలవాలని స్థానికులు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. మానవత్వంతో స్పందించి ఈ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాలని పలువురు కోరుతున్నారు.

# రాప్తాడు వ్యవసాయ మార్కెట్‌కు భూమి కేటాయింపు

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు

(మంద గంగాధర ప్రత్యక్ష సాక్షి బ్యూరో అనంతపురం)



రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డుకు భూమి కేటాయింపు అనుమతులు రావడంపై మార్కెట్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతకు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడుకు గత కొన్నేళ్లుగా మార్కెట్ యార్డు కమిటీ ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఎక్కడా యార్డు లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సునీత గతంలోనే స్పష్టమైన హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపడుతామని.. ఇందుకు స్థలం కూడా కేటాయించేలా చూస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం శ్రీ పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానానికి చెందిన భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించాలని దేవాదాయశాఖకు పలు సార్లు విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత దేవాదాయశాఖ అమోదముద్ర వేసింది. సర్వే నెం. 476-3లోని భూమిలో 15 ఎకరాలను రాప్తాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి 11సంవత్సరాల లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు..

ఈ నేపథ్యంలో రాప్తాడు మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ఇతర సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో మార్కెట్ యార్డు ఉండాలని ఎప్పటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నామని.. ఇన్ని రోజులకు ఈ కల సాకారం అవుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డు ఉంటుందన్నారు. ఈ భూమి జాతీయ రహదారి-44కు ఆనుకుని ఉండటంతో రైతులు మరియు వ్యాపారుల సంక్షేమం కోసం గొర్రెలు, మేకల సంత నిర్వహణకు అనుకూలంగా ఉంటుందన్నారు. కమిటీ సభ్యులు ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకుని రైతులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. మరోవైపు మార్కెట్ యార్డ్ ఛైర్మన్, అధికారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీత చొరవ వలనే ఇది సాధ్యమైందన్నారు. లీజు నిబంధనల ప్రకారం 15ఎకరాల భూమిని 11సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి సంవత్సరానికి 50వేలు అద్దె చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు అద్దెపై 30 శాతం పెంపు ఉంటుందని.. మిగిలిన భూమిని దేవస్థానం భవిష్యత్ అవసరాల కోసం కేటాయించారని వివరించారు...

# యామాపూర్‌లో గ్రామ దేవతలకు జలాభిషేకం..




గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

వర్షాలు విస్తారంగా కురవాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని గోదావరి నది నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో గోదావరి జలాలను ఊరేగింపుగా గ్రామానికి తీసుకువచ్చి, పలు ఆలయాల్లో దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు ఎల్ఈడి లైట్స్ అందించిన యువ సంకల్ప ఫౌండేషన్

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్



సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు శనివారం యువ సంకల్ప ఫౌండేషన్ వారు ఎల్ఈడి లైట్లు అందజేశారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ కోరిక మేరకు విద్యార్థుల అవసరాల నిమిత్తం పాఠశాలలో మైదానంలో రాత్రిపూట వెలుతురు మరియు చల్లటి అహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసించడం కోసం మరియు క్రీడలు ఆడే విధంగా ఉండేందుకు లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరగా తక్షణమే స్పందించిన కామని రాజేంద్రప్రసాద్ ప్రిన్సిపాల్ సంతోష్ కి అందించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మేము అడగానే మా విద్యార్థుల అవసరాల నిమిత్తం లైట్స్ అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పవన్, చంద్ర కిరణ్, రాజేష్, గూడెపు తిరుపతి,కల్వల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# కూరుకుల్లా అలంకరణలో భద్రకాళి అమ్మవారు..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహటరీత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం కురుకుల్లా గా మరియు సాయంకాలం భేరుండా గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రమునందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరమునందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను శమింపజేయునని ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

# విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపిన చిలుక సతీష్


ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్



సుల్తానాబాద్ మండలం కనుకుల సింగిల్ విండో చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా చిలుక సతీష్ శనివారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణారావు (విజ్జన్న) ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా విజయ రమణారావు సతీష్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, సతీష్ వెంట పలువురు ఉన్నారు..

# నూతన దంపతులకు ఆశీస్సులు అందజేసిన మాజీ మంత్రి కొప్పుల

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకెనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూగల రాజు - ప్రసన్న కుమారి ల వివాహం ఇటీవలే వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు నూతన దంపతులను పెళ్ళి కుమారుని నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేకంగా కలిసి, శాలువాతో సత్కరించి, ఆశీర్వాదాలను అందజేశారు. నూతన దంపతులు జీవితాంతం అన్యోన్యంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.




printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com